www.prajasakti.com

ప్రజాశక్తి

గురువారం 22 జూన్ 2023

ఆయుష్మాన్ భారత్‌పై అవగాహన

ప్రజాశక్తి-అంబాజీపేట

నందంపూడిలోరికార్డులుపరిశీలిస్తున్న దుర్గారావుదొర

ఆయుష్మాన్ భారత్ హెల్త్ గురించి, గర్భిణులు తీసుకోవలసిన జాగ్రత్తలపై అవగాహన కల్పించాలని డిఎంహెచ్ఒ ఎం.దుర్గారావు దొర వైద్యసిబ్బందిని ఆదేశించారు. మాచవరం-4, నందంపూడి, తొండ వరం, వాకలగరువు సచివాలయాలలో బుధవారం ఆయన ఆకస్మిక తనిఖీ నిర్వహించి పరిశీలించారు. ఈ కార్యక్రమంలో పిహెచ్ఎన్‌కె.రత్నకుమారి, ఎంపిహెచ్ జెవి ఎస్ఆర్.ప్రసాద్,ఎఎన్ఎమ్ లు ఎ.జ్యోతి, రత్నకుమారి,ఎన్.జయంతి, జి.గౌరీశ్వరి, ఎంఎల్ హెచ్ పి లు, అశా వర్కర్లు పాల్గొన్నారు.

ప్రమాదాలకు నిలయంగా వంతెనలు

- నిర్మించని రక్షణ గోడలు
- ప్రమాదాల బారిన పడుతున్న ప్రయాణికులు

ప్రమాదాలను తలపిస్తున్న వెలగతోడు వంతెన

రక్షణ గోడలులేని తాపేశ్వరం వంతెన

ప్రజాశక్తి-మండపేట

పట్టణాలను, గ్రామాలను అనుసంధానం చేసే వంతెనలు, కల్వర్టర్లు ప్రమాదాలకు నిలయంగా మారడంతో ప్రజలు తీవ్ర అవస్థలు పడుతున్నారు. నిత్యం ప్రజలు భయం భయంగా ఈ వంతెనలపై ప్రయాణాలు సాగిస్తున్నామని స్థానికులు, ప్రయాణికులు చెబుతున్నారు. మండలంలోని కొన్ని వంతెనలు శిథిలావస్థకు చేరుకోగా మరి కొన్నింటికి రక్షణ గోడలు లేకపోవడంతో ఈ వంతెనలపై ప్రయాణం ఎలా సాగించాలంటూ ప్రయాణికులు అధికారులను ప్రశ్నిస్తున్నారు. వంతెనలు, కల్వర్టర్లు నిర్మించాలన్న ప్రతిపాదనలు కేవలం కాగితాలకే పరిమితవుతున్నాయి తప్ప ఆచరణలో మాత్రం కార్యరూపం దాల్చడం లేదని ప్రజలు అంటున్నారు. మండలంలోని వెలతోడు గ్రామం చెంతనే తుల్యభాగ మేజర్ డ్రెయిన్‌పై ఉన్న రెండు వంతెనలు రక్షణ కవచాలు వంగిపోగా ఒక దాని రెండవ వంతెనకి రెయిలింగ్ వేయించారు. అయితే మరో వంతెన పరిస్థితి అలాగే ఉండి దీంతో స్థానికులు, ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వర్షం వచ్చినప్పుడు వర్షపు నీరు వంతెనలపై నిలిచిపోతుందని ఏది కాలువ ఏది వంతెన అనేది తెలియడం లేదని ప్రజలు వాపోతున్నారు. ఈ వంతెనలపై పలు ప్రమాదాలు చోటు చేసుకున్నా అధికారులు పట్టీపట్టనట్లు వ్యవహరిస్తున్నారని కార్మికులు, రైతులు అంటున్నారు. రాత్రి వేళల్లో పరిస్థితి మరింత తీవ్రంగా ఉంటుందని స్థానికులు ఆవేదన వ్యక్తంచేస్తున్నారు. ఈ వంతెన మీదుగా మెర్నిపాడు, జేగురుపాడు, కడియం గ్రామాల్లో ఉన్న కర్మాగారాలకు ఈమార్గం అనువుగా ఉండడంతో కార్మికులు పగలు, రాత్రి వేళల్లో వారి విధులు నిర్వహించేందుకు వెళ్లి వస్తుంటారు. తాపేశ్వరం గ్రామంలోని అంబేద్కర్ నగరంలోని పంటకాలువపై రెండు వంతెనలు ఉండగా అందులో ఒకదానికి రక్షణ గోడలు, మరొక వంతెన శిథిలమవడంతో స్థానిక ప్రజలు తీవ్ర అవస్థలు పడుతున్నారు. తరచు ప్రజలు ప్రమాదాలకు గురిఅవుతున్నారని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మారేడుబాక రోడ్డులోని పంట కాలువపై ఉన్న వంతెనకు రక్షణ గోడలు లేకపోవడంతో ఈ ప్రాంత ప్రజల పాలిట శాపంగా మారింది. ఇప్పటికైనా పాలకులు, అధికారులు చర్యలు చేపట్టాలని వారు కోరుతున్నారు.

వీటి విషయంపై నీటిపారుదల, డ్రెయినేజీ శాఖల జెఇలు అజీజ్, సందీప్‌లను వివరణకోరగా నీటి కాలువలపై పాడైన వంతెనలకు సంబంధించి ఇప్పటికే ప్రతిపాదనలు పంపించామన్నారు. డ్రెయిన్‌పై పాడైన రెయిలింగ్ వంతెనలకు సంబంధించి పరిశీలించి ఎస్టిమేట్ వేస్తామన్నారు.

ప్రమాదాలకు నిలయంగా మారిన తాపేశ్వరం కాలినడక వంతెన

ఏళ్లు గడుస్తున్నా పరిస్థితి మారలేదు

ఏళ్ళు గడుస్తున్న వంతెన పరిస్థితి మారకపోవడంతో తీవ్ర అవస్థలు పడుతున్నాము. అనేకమార్లు అధికారులకు ఫిర్యాదు చేసిన ఫలితం శూన్యం. ఈ వంతెనల మీద ప్రాణాలు అర చేతిలో పెట్టుకోని ప్రయాణిస్తున్నాము. అధికారులు, ప్రజాప్రతినిధులు తరచు ఈ వంతెనల మీదుగా ప్రయాణిస్తున్నా వారు పట్టిపట్టనట్లు వ్యవహరిస్తున్నారు.

-పిండి కాళిదాసు, భవననిర్మాణ కార్మికుడు, వెలగతోడు

వంతెనకు రక్షణ గోడలు నిర్మించాలి

గత ఎనిమిది సంవత్సరాల క్రితం వంతెన రక్షణ గోడలు కూలిపోయాయి. నేటికీ పాలకులు, అధికారులు పట్టించుకోలేదు. ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందోనని ఆందోళన చెందుతున్నాము. అంతేకాకుండా వాహనాలు కాలనీలోకి రావడంలేదు. అధికారులు తక్షణ చర్యలు చేపట్టి వంతెనకు రక్షణ గోడలు నిర్మించేందుకు చర్యలు చేపట్టాలి.

-గోసాల సుజాత, మాజీ ఎంపిపి, తాపేశ్వరం

వచ్చే ఎన్నికల్లో ఆలోచించి ఓటు వేయాలి

- జనసేన పార్టీ అధ్యక్షుడు పవన్ కల్యాణ్

ప్రజాశక్తి-అమలాపురం/ముమ్మిడివరం

రైతు నాయకులతో మాట్లాడుతున్న పవన్‌కల్యాణ్

వచ్చే ఎన్నికల్లో రైతులు, యువత అందరూ కలిసికట్టుగా ఆలోచించి ఓటు వేయాలని జనసేన పార్టీ పవన్ కల్యాణ్ అభ్యర్థించారు. జనసేన వారాహి యాత్రలో భాగంగా బుధవారం ముమ్మిడివరం నందు భారీ బహిరంగ సభ నిర్వహించారు. ఈ సభలో పవన్ కలాణ్ మాట్లాడుతూ జనసేన ప్రభుత్వం అధికారంలోకి వస్తే రైతులకు అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఉదయం జనసేన అధినేత పవన్ కల్యాణ్ జనసేన వీర మహిళలు, కోనసీమ రైతులు, మత్యకారులతో ప్రత్యేకంగా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారి బాధలను అడిగి తెలుసుకున్నారు. వైసిపి ప్రభుత్వం రైతులను మోసం చేసి వారికి ఇస్తానన్న సున్న వడ్డీ రుణాలు కూడా మెక్కేస్తోందన్నారు. రైతుల నుంచి కొనుగోలు చేసిన ధాన్యాన్ని ద్వారంపూడి కుటుంబీకులకు దోచిపెడుతోందని అన్నారు. ఈసారి జనసేనను నమ్ముమని, జనసేన పార్టీ రైతులకు వ్యవసాయానికి అండగా ఉంటుందన్నారు. మత్స్యకారులను వేటలో నష్టపోతే ప్రత్యేకమైన నిధి ఏర్పాటు చేసే వారిని ప్రభుత్వం జనసేన ప్రభుత్వమే ఆదుకుంటుందని తెలిపారు. వైసిపి ప్రభుత్వంలో ఒక కులాన్ని పెంచి పోషిస్తోందని జనసేన ప్రభుత్వం వస్తే అన్ని కులాలను సమానంగా చూస్తుందన్నారు. ఈసారి గనక మీరు అజ్ఞానంతో ఓటు వేస్తే మరల వైసిపి ప్రభుత్వమే వస్తుందన్నారు. జనసేన వీర మహిళలకు పార్టీ అండగా ఉంటుందని వచ్చే ఎన్నికల్లో పార్టీ అధికారంలోకి వచ్చేలా వీర మహిళలు పనిచేయాలని పిలుపునిచ్చారు. సమావేశంలో ఉన్న పోలీసులు ఉద్దేశించి పవన్ కల్యాణ్ మాట్లాడుతూ పోలీసులు ఒత్తిడితో పని చేస్తున్నారని అన్నారు. జనసేన ప్రభుత్వం వస్తే వారికి వారంత సెల వులు, ఒత్తిడితో పని చేయవలసిన అవసరం ఉండదన్నారు. ఈ సమావేశంలో జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలు వీర మహిళలు పాల్గొన్నారు.

జివిటి ట్రస్ట్ సేవలు అభినందనీయం

ప్రజాశక్తి-ఉప్పలగుప్తం

ట్రస్ట్ ఆధ్వర్యంలో విద్యార్థులను సత్కరిస్తున్న దృశ్యం

గారపాటి వీర్రాజు మెమోరియల్ ట్రస్ట్ సేవా కార్యక్రమాలు అభినందనీయమనిఅమలాపురం మున్సిపల్ కమిషనర్ అయ్యప్ప నాయుడు అన్నారు. జివిటి మొదటి వార్షికోత్సవ సభ బుధవారం ఘనంగా నిర్వహించారు. ఇస్రో శాస్త్రవేత్త గారపాటి సూర్యనారాయణ అధ్యక్షత న జరిగిన సభలో కమిషనర్ అయ్యప్ప నాయుడు పాల్గొని మాట్లాడారు. ఈ ట్రస్ట్ తరుపున ఎన్నో సేవా కార్యక్రమాలే కాకుండా పేద విద్యార్థులను దత్తత తీసుకొని చదివించడం వంటి కార్యక్రమాలు, ఉత్తమ ప్రతిభ కనపరిచిన వారికి ప్రోత్సాహ బహుమతులతో పాటు నగదు పురస్కారం లు ఇవ్వడం ప్రశంసనీయమన్నారు. ఈ ట్రస్ట్ తరుపున ఉత్తమ ఉపాధ్యాయులు గా శ్రీపాద సత్యనారాయణను, ఉత్తమ శాస్త్రవేత్త గా పి.సోమరాజు, ఉత్తమ సామాజిక వేత్త గా కామేశ్వర మహర్షి ని, ఉత్తమ విద్యార్థి గా అమలాపురం లో పదవ తరగతి లో అత్యధిక మార్కులు సాధించిన డి. చైతన్య పావని సత్యను, అమలాపురం నారాయణ కాలేజీ లో నీట్ లో అల్ ఇండియా లో 721 వ ర్యాంక్ సాధించిన ఎం.దేవి శిరీష లను శాలువా తో సత్కరించి రూ.5 వేలు నగదు బహుమతి అందజేశారు. కార్యక్రమం లో ప్రముఖ వైద్యులు గంధం రామం, విద్యానిధి విద్యాసంస్థల చైర్మన్ నాయుడు, నారాయణ కాలేజీ డీన్ సురేష్ లతో పాటు పలువురు పాల్గొన్నారు.

నాడు-నేడు పనులు వేగవంతం చేయాలి

ప్రజాశక్తి-మండపేట

నాడు నేడు కార్యక్రమంలో భాగంగా నిర్మిస్తున్న పాఠశాల భవన నిర్మాణ పనులు త్వరతగతిన పూర్తి చేయాలని మున్సిపల్ చైర్‌పర్సన్ పతివాడ నూక దుర్గారాణి అన్నారు. స్థానిక 14 వార్డులో ఆమె బుధవారం ఉదయం పర్యటించారు. నాడు నేడు కార్యక్రమంలో భాగంగా నిర్మిస్తున్న పాఠశాల భవన నిర్మాణ పనులు, పారిశుధ్య నిర్వహణను కౌన్సిల్ సభ్యులతో కలిసి ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడ పారిశుధ్య నిర్వహణను అధికారులు ఎప్పటికప్పుడు పరిశీలించాలన్నారు. ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదులను సకాలంలో పరిష్కరించాలన్నారు. ఆమె వెంట కౌన్సిలర్లు చిట్టూరి సతీష్, మారిశెట్టి సత్యనారాయణ, మున్సిపల్ కమిషనర్ టి.రామ్ కుమార్, టౌన్ కన్వీనర్ ముమ్మిడివరపు బాపిరాజు, మొండి మురళి తదితరులు పాల్గొన్నారు.

విద్యకు అధిక ప్రాధాన్యత

ప్రజాశక్తి-ఉప్పలగుప్తం

ప్రభుత్వం విద్యకు అధిక ప్రాధాన్యతనిస్తుందని జెడ్‌పిటిసి సభ్యుడు గెడ్డం సంపదరావు అన్నారు. గొల్లవిల్లి జెడ్‌పి ఉన్నత పాఠశాల్లో ఈ ఏడాది పదో తరగతిలో అత్యధిక మార్పులు సాధించిన ముగ్గురు విద్యార్థులకు జగనన్న ఆణిముత్యాలు కార్యక్రమంలో భాగంగా ఆ పాఠశాలలో పిఎంసి చైర్మన్ దోనిపాటి రమా వెంకటరమణ అధ్యక్షతన బుధవారం జరిగిన కార్యక్రమంలో జెడ్పిటిసి సంపద రావు విద్యార్థులకు నగదు బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో సర్పంచ్ జొన్నాడ శ్రీదుర్గ, ఎంపిటిసి సభ్యురాలు దోనిపాటి బాలమ్మ, వైసిపి గ్రామ కమిటీ అధ్యక్షుడు బడుగు గణేష్, బిసి సెల్ మండల అధ్యక్షుడు చప్పిడి దుర్గా రావు,హెచ్ఎం ఎల్.రాణ పాల్గొన్నారు. **ఆలమూరు** ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని ఆకళింపు చేసుకుని జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహించి రేపటి తరానికి ఉత్తమ పౌరులు మీరే కావాలని వైసీపీ మండల కన్వీనర్, సర్పంచ్ తమ్మన శ్రీనివాసు అన్నారు. మండలంలోని చెముడులంక ఎస్టిఎస్ఎన్ఎం జెడ్పి ఉన్నత పాఠశాలలో 'జగనన్న ఆణి ముత్యాలు' కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ పాఠశాల స్థాయిలో పదిలో ప్రతిభ చూపిన విద్యార్థులైన ప్రథమ బహుమతి సాధించిన నాగిరెడ్డి కాశీ విశ్వనాధ్ రూ.3 వేలు, ద్వితీయ బహుమతి సాధించిన సుంకర జాహ్నవి రమ్య సాయి రూ.2 వేలు, తతీయ బహుమతి సాధించిన కొండ్రెడ్డి శ్రీ లక్ష్మి శివసాయిదుర్గకు రూ.వెయ్యి సర్పంచ్ తమ్మన శ్రీనివాసు అందజేశారు. కార్యక్రమంలో విద్య కమిటీ చైర్మన్ సుంకర శ్రీనివాసు, పాఠశాల అనువంశిక ధర్మకర్త తిర్నాతి వెంకటేశ్వరరావు, దొండపాటి వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

కార్టూ'నిజం'



గ్రామాల్లో సమస్యల పరిష్కారానికి కృషి

ప్రజాశక్తి-ఉప్పలగుప్తం

మాట్లాడుతున్న ఎంపిపి అచ్యుత జానకి

గ్రామాల్లో ఉన్న సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని ఎంపిపి దంగేటి వీర అచ్యుత జానకి కోరారు. మండల పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో బుధవారం ఎంపిపి అచ్యుత జానకి అధ్యక్షతన జరిగిన సర్వసభ్య సమావేశం జరిగింది. సమావేశంలో పలువురు సభ్యులు గ్రామాల్లో ఉన్న సమస్యలను అధికారుల దష్టికి తీసుకువచ్చి పరిష్కరించాలని కోరారు. ప్రభుత్వం విద్యకు అధిక ప్రాధాన్యత ఇచ్చి ఎన్నో ప్రోత్సాహకాలు అందజేస్తున్నప్పటికీ ఈ ఏడాది పదో తరగతి పరీక్షా ఫలితాల్లో ఉత్తీర్ణతాశాతం బాగా తగ్గిపోయిందని గోపవరం ఎంపిటిసి సభ్యుడు కొంకి ఏడుకొండలు కోరారు. తమ గ్రామంలో పంచాయతీ తీర్మానాలు లేకుండా తమకు తెలియకుండా ఉపాధి పనులు చేపడుతున్నారని గొల్లవిల్లి సర్పంచ్ జొన్నాడ శ్రీదుర్గ ఆగ్రహం వ్యక్తం చేశారు. వేళాపాళా లేకుండా గంటల తరబడి విద్యుత్తు కోతలు విధిస్తున్నారని ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని భీమనపల్లి-1 ఎంపిటిసి సభ్యురాలు దేశంశెట్టి నాగరత్నకుమారి ఆరోపించారు. ఆయా శాఖల అధికారులు తమ తమ శాఖల పనితీరును సభ్యులకు వివరించారు. సమావేశంలో వైస్ ఎంపిపి సాదే శ్రీనివాసరావు, జెడ్‌పిటిసి సభ్యుడు గెడ్డం సంపదరావు, వైఎస్ఆర్ హార్టీ కల్చర్ యూనివర్సిటీ బోర్డు సభ్యుడు జిన్నూరి వెంకటేశ్వరరావు, సర్పంచ్‌లు, ఎంపిటిసి సభ్యులు, అధికారులు పాల్గొన్నారు.

రెడ్‌క్రాస్ సొసైటీకి భవనం కేటాయింపు

ప్రజాశక్తి-అమలాపురం రూరల్

భవనాన్ని రెడ్ క్రాస్ సొసైటీకి అప్పగిస్తున్న తహశీల్దార్

అమలాపురం తహశీల్దార్ కార్యాలయ ప్రాంగణంలో ఖాళీగా ఉన్న భవనాన్ని బుధవారం ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ వారికి స్థానిక తహశీల్దార్ పరమట శ్రీ పల్లవి సమక్షంలో జిల్లా రెడ్ క్రాస్ చైర్మన్ కోరుకొండ సత్యనారాయణకి అప్పగించారు.ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ వైస్ చైర్మన్ పిన్నమరాజు వెంకటపతి రాజు,సభ్యులు ఆదినారాయణ, సత్యనారాయణ రెడ్డి,వెంకటరమణ,నేతల నాని, కొలిశెట్టి తాతాజీ,ఆర్యే నాయుడు,చీకట్ల కిరణ్ కుమార్, శేఖర్ తదితరులు పాల్గొన్నారు. రెడ్ క్రాస్ బిల్డింగ్ ఇచ్చునందుకు తహశీల్దార్‌కు సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

బాధిత కుటుంబాలకు ఆర్థిక సాయం

ప్రజాశక్తి-యంత్రాంగం

'వెల్ల' బాధితుల కుటుంబాలకు చెక్కు అందజేస్తున్న దృశ్యం

జిల్లాలో చోట్ల బాధిత కుటుంబాలకు పలువురు బుధవారం ఆర్థికసాయం అందజేశారు. వివరాలు ఇవి.. **రామచంద్రపురం** ఇటీవల వెల్ల గ్రామ చెందిన ముగ్గురు యువకులు నల్గొండ జిల్లా నార్కెట్ పల్లి వంతెనపె జరిగిన ప్రమాదంలో మృతి చెందారు. ఈ ఘటనకు స్పందించిన నియోజకవర్గ కాపు ఐక్యవేదిక, వెల్ల గ్రామ కాపు యువత సంయుక్తంగా బాధిత యువకుల కుటుంబాలకు రూ.2.60 లక్షలు ఆర్థిక సహాయం అందజేశారు. కార్యక్రమంలో ప్రముఖ సంఘ సేవకులు మాగాపు అమ్మిరాజు, ఆళ్ల బుజ్జి, అల్లం రామారావు, నామా వెంకన్న బాబు, చిక్కాల స్వామి, వట్టుకూటి ఏసుబాబు, ఆకుల రాజేష్, అల్లం ప్రసాద్, నక్కా భీమశంకరం సంపతి సత్య నారాయణ తదితరులు పాల్గొన్నారు. **ఉప్పలగుప్తం** ఇటీవల కురిసిన వర్షానికి పూరిల్లు కూలిపోవడంతో ఒక కుటుంబం కట్టుబట్టలతో మిగిలింది. ఆ కుటుంబానికి బుధవారం సర్పంచ్ జొన్నాడ శ్రీ దుర్గ బియ్యం, నిత్యావసర సరుకులను అందజేశారు. వివరాలు ఇవి.. గొల్లవిల్లి పంచాయితీ వాడపర్రు అశోక్ నగర్ కు చెందిన దేవరపల్లి వెంకటేశ్వరరావు పూరిల్లు కూలిపోవడంతో ఆ కుటుంబ సభ్యులు నిరాశ్రులయ్యారు. ప్రభుత్వపరంగా బాధిత కుటుంబానికి లబ్ధి చేకూర్చేందుకు చర్యలు తీసుకున్నట్టు సర్పంచ్ శ్రీదుర్గ తెలిపారు.పంచాయతీ వార్డు సభ్యుడు పరమట సత్యనారాయణ,సొసైటీ అధ్యక్షుడు మారిశెట్టి పుండరీకాక్షుడు, దేవరపల్లి వెంకటేశ్వరరావు, పంచాయతీ కార్యదర్శి పరమట సాయిబాబు, పంచాయితీ సిబ్బంది పాల్గొన్నారు. **అమలాపురం** స్థానిక శ్రీరాంపురానికి చెందిన అన్నాబత్తుల శ్రీనివాస్ అనారోగ్యంతో బాధపడుతున్నారు. మండేల బుజ్జి అభ్యర్ధన మేరకు అబ్బిరెడ్డి రామదాసు ఫౌండేషన్ ట్రస్ట్ చైర్మన్ అబ్బిరెడ్డి సురేష్ స్పందించి శ్రీనివాస్‌కు రూ.6వేల చెక్కును ట్రస్ట్ మెంబర్స్ ద్వారా వైద్యఖర్చుల నిమిత్తం శ్రీనివాస్ కి అందజేశారు. ఈ కార్యక్రమంలో మండేల బుజ్జి, ఆకుల ఈశ్వరరావు, అబ్బిరెడ్డి మూర్తి, గారపాటి బాలాజీ, గుర్రాల రమేష్, రాజేష్ పాల్గొన్నారు.

అమలాపురంలో శ్రీనివాస్‌కు చెక్కు అందజేస్తున్న దృశ్యం

పాడిరైతులకు అవగాహన కల్పిస్తున్న దృశ్యం

పాలవెల్లువపై అవగాహన

ప్రజాశక్తి-అయినవిల్లి

జగనన్న పాలవెల్లుల కార్యక్రమంలో భాగంగా ప్రారంభం కానున్న అమూల్ పాల డెయిరీని పాడి రైతు లు సద్వినియోగం చేసుకోవాలని సర్పంచ్ వార జయసావిత్రి అన్నారు. బుధవారం మండలం లోని తత్తరమూడీ గ్రామం లో ఏర్పాటు చేసిన జగనన్న పాల వెల్లువ అవగాహన సదస్సులో ఆమె పాల్గొని ప్రసంగించారు. ప్రతి గ్రామం లో అమూల్ పాల డెయిరీ ప్రభుత్వం అమలు చేయడం జరుగుతుందని, పాలు పోసే రైతులకు లీటరుకు మరో రూ.5 అదనంగా చెల్లిస్తారనీ తెలియజేశారు. గ్రామం లోని పాడి రైతులంతా సంఘం గా ఏర్పడి ప్రెసిడెంట్,కార్యదర్శి లను నియమించు కోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పశు వైద్యాధికారి రేవంత్ కుమార్, ఎంపిడిఒ తాడి వెంకటాచార్యులు, కార్యదర్శి జి.రవి, పాడి రైతులు, మహిళలు పాల్గొన్నారు.

భూసార పరీక్షలతో సాగులో అధిక దిగుబడి

ప్రజాశక్తి - ఆలమూరు

పొలాల్లో భూసార పరీక్షలు నిర్వహించి పంటసాగులో అధిక దిగుబడులు సాధించవచ్చునని సబ్ డివిజన్ సహాయ వ్యవసాయ సంచాలకులు కె.నాగేశ్వరరావు రైతులకు వివరించారు. మండలంలోని నవాబుపేట, నర్సిపూడిలలో ఆయన ఆర్‌బికెల పరిశీలన అనంతరం మండలంలో జరిగే మట్టి నమూనాల సేకరణను తనిఖీలు చేశారు. ఈ సందర్భంగా ఎడిఎ మాట్లాడుతూ ఆలమూరు వ్యవసాయం సబ్ డివిజన్ పరిధిలో గల నాలుగు మండలాల్లో 2200 నమూనాలు సేకరించేందుకు నిర్ణయించా మన్నారు. ఆలమూరు మండలంలో 535 నమూనాలు సేకరిస్తున్నామన్నారు. మట్టి నమూనా సేకరణ వలన రైతులకు మేలు కలుగుతుందని, సాయిల్ హెల్త్ కార్డు ద్వారా సిఫార్సు చేయబడిన మోతాదులో ఎరువులు వాడుటవలన రైతులు పంటకు కావలసిన ఎరువులు మాత్రమే వాడి అధిక ఎరువుల వినియోగం తగ్గిచవచ్చన్నారు. మట్టి నమూనాలను ఆర్‌బికె గ్రామ వ్యవసాయ సహాయకులు సేకరిస్తున్నారని, రైతులంతా పిఎం కిసాన్ ఇకెవైసి పూర్తి చేసుకోవాలన్నారు. పూర్తి చేసిన వారికే 14 విడత డబ్బులు జమ అవుతాయన్నారు. అలాగే సబ్ డివిజన్ పరిధిలో ఇప్పటివరకు 30 శాతం నారుమడులు వేయుడం పూర్తయిందన్నారు. కార్యక్రములో మండల వ్యవసాయ అధికారిని ఎస్.లక్ష్మి లావణ్య, విఎఎ పద్మజ, గ్రామ రెవెన్యూ అధికారి రమేష్, వెంకటేశ్వరావు, రైతులు పాల్గొన్నారు.

ఘనంగా అంతర్జాతీయ యోగా దినోత్సవం

ప్రజాశక్తి-యంత్రాంగం

అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని బుధవారం జిల్లాలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా యోగాడే ప్రముఖులు, ప్రజాప్రతినిధులు, అధికారులు, నాయకులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు. పలువురు యోగా డే ఆవశ్యతను వివరించారు.

అమలాపురం స్థానిక జి ఎం సి బాలయోగి స్టేడియం నందు అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని నిర్వహించారు. జిల్లా రెవెన్యూ అధికారి సిహెచ్ సత్తిబాబు, డ్వామా పీడీ ఎస్.మధుసూదన్ తదితరులు పాల్గొన్నారు. **మండపేట** యోగా డే సందర్భంగా పట్టణంలోని 2వ వార్డులో ఫీరమిడ్ ధ్యాన మందిరంలో కౌన్సిలర్ చిట్టూరి సతీష్ ఆధ్వర్యంలో యోగ ఆసనాలు వేశారు. కార్యక్రమంలో యోగ గురువు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. మున్సిపల్ చైర్ పర్సన్ పతివాడ నూక దుర్గారాణి తదితరులు పాల్గొన్నారు. తాపేశ్వరం శ్రీచైతన్య స్కూల్లో యోగాదినోత్సవ వేడుకలు ప్రిన్సిపాల్ లక్ష్మినారాయణ ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించారు.**రామచంద్రపుర** యోగా దినోత్సవంసందర్భంగా బుధవారం రామచంద్రపురం సబ్ కోర్ట్ హాల్ నందు ఏర్పాటుచేసిన యోగా కార్యక్రమం నిర్వహించారు. సీనియర్ సివిల్ జడ్జి కె.మాధవి దేవి ఆమె పాల్గొని ప్రసంగించారు. కార్యక్రమంలో జూనియర్ సివిల్ జడ్జి నాగేశ్వరరావు నాయక్, బార్ అసోసియేషన్ అధ్యక్షులు పిల్లి మురళీ మోహన వెంకటరమణ, ఉపాధ్యక్షులు పి. సత్యనారాయణ,కార్యదర్శి వాడ్రేవు సాయి ప్రసాద్, తదిరులు పాల్గొన్నారు. కె.గంగవరంమండలం పామర్రు జిల్లాపరిషత్ ఉన్నతపాఠశాలలో యోగా దినోత్సవం నిర్వహించారు. మండల అధ్యక్షుడు ఎవి. రమణమూర్తి, చొల్లంగి బంగారం, విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. **మామిడికుదురు** దీప్తి డిగ్రీ, జూనియర్, నగరం సాయి దీప్తి కళాశాలల్లో జాతీయ సేవా పథకం ఆధ్వర్యంలో యోగా దినోత్సవాన్ని నిర్వహించారు. యోగా గురువు డాక్టర్

యోగాసనాలు వేస్తున్న మండపేట మున్సిపల్ చైర్‌పర్సన్ రాణి తదితరులు

చిట్టూరి చంద్రశేఖర్ విద్యార్థులకు యోగాసనాలు నేర్పించారు. దీప్తి కళాశాల ప్రిన్సిపాల్ డివివి. సత్యనారాయణ, సాయి దీప్తి ప్రిన్సిపాల్ జె. శివప్రసాద్ తదితరులు పాల్గొన్నారు. **అంబాజీపేట** స్వామి వివేకానంద యోగాశ్రమంలో బుధవారం యోగా దినోత్సవం జరుపుకున్నారు. అంబాజీపేట హైస్కూల్ నందు ఆయుష్ వైద్యాధికారులు విద్యార్థుల చేత యోగాశనాలు వేయించారు. కార్యక్రమంలో ఇన్‌చార్జి హెచ్ఎం బి.వెంకటేశ్వరరా తదితరులు పాల్గొన్నారు.

రామచంద్రపురం సబ్ కోర్టు హాల్లో యోగాసనాలు వేస్తున్న దృశ్యం

పాఠశాల్లో సామూహిక అక్షరాభ్యాసం

ప్రజాశక్తి-మండపేట

స్థానిక సంగమేశ్వరకాలనీలోని ఎంపిపి పాఠశాల్లో సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమం మంగళవారం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి కౌన్సిలర్ మారిశెట్టి సత్యనారాయణ, వైసిపి పట్టణ కన్వీనర్ ముమ్మిడివరపు బాపిరాజు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. వారు మాట్లాడుతూ ప్రభుత్వం, దాతలు అందిస్తున్న సౌకర్యాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించాలన్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు ముత్యాల మాణిక్యాంబ విద్యార్థులకందరికీ పుస్తకాలు, పెన్, పెన్సిల్ అందజేశారు. ఉపాధ్యాయులు విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

ఆత్మీయ సమావేశాన్ని విజయవంతం చేయాలి

ప్రజాశక్తి-కొత్తపేట.

మాలల ఆత్మీయ సమావేశాన్ని విజయవంతం చేయడానికి సహకరించాలని టిడిపి నేత రెడ్డి సుబ్రహ్మణ్యం కు మహాసేన రాజేష్ ఆహ్వాన పత్రం బుధవారం అందజేశారు. ఈ నెల 27 న మంగళగిరిలో జరగనున్న సమావేశాన్ని విజయవంతం చేయాలని టిడిపి ఎస్సి స్టీరింగ్ కమిటీ మెంబర్ మహాసేన రాజేష్ అన్నారు. కొత్తపేటలోని రెడ్డి సుబ్రహ్మణ్యం స్వగృహానికి ఆయన విచ్చేశారు. నియోజకవర్గంలోని టిడిపి మాల సామాజిక వర్గానికి చెందిన నాయకులు, కార్యకర్తలు అభిమానులు తరలివచ్చేటట్టు చూడాలని రెడ్డి సుబ్రమణ్యాన్ని కోరారు.

నేరాలు ఘోరాలు

మహిళ మృతదేహం స్వాధీనం

ప్రజాశక్తి-అమలాపురం రూరల్

గుర్తుతెలీని మహిళ మతదేహాన్ని విఆర్ఒ ఫిర్యాదుపై బుధవారం పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. రూరల్ మండలం సవరప్పాలెం శివారు పంట కాలువలో సుమారు 45 ఏళ్ల మహిళ మతదేహాన్ని గుర్తించారు.

విద్యుదాఘాతంతో లైన్‌మ్యాన్ మృతి

ప్రజాశక్తి-గోపాలపురం

విద్యుత్ మరమ్మతు పనులు చేస్తుండగా ప్రమాదవశాత్తు విద్యుదాఘాతానికి గురై లైన్‌మ్యాన్ మృతి చెందిన సంఘటన మండలంలోని చిట్యాల గ్రామంలో బుధవారం చోటు చేసుకుంది. ఈదురు గాలులకు విద్యుత్ తీగలు స్తంభాలు పడిపోవడంతో తెల్లవారుజామున మూడు గంటల వరకు విద్యుత్ స్తంభాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. బుధవారం ఉదయం నుండి మధ్యాహ్నం విద్యుత్ లైన్లు మరమత్తులు చేస్తుండగా మధ్యాహ్నం ప్రాంతంలో లైన్మెన్ కోలా వీర వెంకట గోపాలకష్ణ (45) విద్యుత్ షాక్ తగలటంతో స్తంభం పైనుండి కింద పడడంతో తలకు సిమెంట్ రోడ్డు బలంగా తగిలింది. హుటాహుటిన 108 వాహనంలో గోపాలపురం సామాజిక ఆరోగ్య కేంద్రానికి తరలించగా ఆస్పత్రిలో మతి చెందాడు. అతడిది నిడదవోలు మండలం కాటకోటేశ్వరం.

గుండెపోటుతో పాత్రికేయుని మరణం

ప్రజాశక్తి-ఆత్రేయపురం

మండలంలో ఆంధ్రప్రభ విలేకరిగా పనిచేస్తున్న గంటి శ్రీరాములు బుధవారం వాడపల్లి తన స్వగహం వద్ద ఆకస్మికంగా గుండెపోటు రావడంతో మతి చెందారు. శ్రీరాములుకు భార్య ఇద్దరు కుమారులు ఉన్నారు. ఆయన మతికి పలువురు సంతాపం వ్యక్తం చేశారు.

చోరీ కేసుల్లో వ్యక్తికి జైలు, జరిమానా

ప్రజాశక్తి-మండపేట

మోటర్ సైకిళ్ల చోరీల కేసుల్లో వ్యక్తికి సంవత్సరం జైలుశిక్ష, రూ.వెయ్యి జరిమానా విధించినట్లు పట్టణ పోలీసులు తెలిపారు. ఈ ఏడాదిలో స్థానిక సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం వద్ద స్కూటీ, కలువపువ్వు సెంటర్ వద్ద మోటర్ సైకిల్ చోరీ కేసుల్లో పెదపూడి మండలం గొల్లలమామిడాడకు చెందిన కోరాడ వెంకటేశ్వర్లను అదుపులోనికి బైకులను రికవరీ చేశారు. ఆలమూరు జెఎఫ్‌సిఎం మెజిస్ట్రేట్ డాక్టర్ కె.దీపదైవకప బుధవారం నిందితునికి సంవత్సరం జైలుశిక్ష విధించినట్లు ఎస్ఐ అశోక్ తెలిపారు.

పురుగు మందు తాగిన వ్యక్తి మృతి

ప్రజాశక్తి-చాగల్లు

చాగల్లు మండలం ఊనగట్ల గ్రామానికి చెందినగూడపాటి రంగారావు (60) సోమవారం రాత్రి పురుగుల మందు తాగగా ఒక ప్రయివేటు ఆసుపత్రికి చికిత్స నిమిత్తం తరలించారు. బుధవారం పరిస్థితి విషమించి మరణించినట్టు కుటుంబ సభ్యులు తెలిపారు. ఆయన సొంత భూమి, కొంత భూమి కౌలుకు వ్యవసాయం చేస్తున్నాడు. అప్పుల బాధలు తాళలేక ఆత్మహత్య చేసుకున్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.

పేకాడుతున్న పలువురు అరెస్టు

ప్రజాశక్తి-సామర్లకోట రూరల్

సామర్లకోట మండలంలోని పలు గ్రామాల్లో పేకాట శిబిరాలపై పోలీసులు దాడులు నిర్వహించారు. 9 మందిని అరెస్టు చేసి వారి నుంచి రూ.13,700 నగదు, రెండు బైకులు, నాలుగు సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు. ఎస్ఇబి ఇన్స్పెక్టర్ బోయిన వెంకటేశ్వరరావు మాట్లాడుతూ కాకినాడ, కోనసీమ, అమలాపురం వంటి జిల్లాల్లో పేకాటలు విస్తతంగా జరుగుతున్నట్టు వచ్చిన సమాచారంతో జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ ఆదేశాల మేరకు జిల్లా ఎఎస్‌పి ప్రేమ్ ఖాదర్ ఆధ్వర్యంలో దాడులు నిర్వహించామన్నారు. మండలంలో పేకాట అడుతుండగా 13 మందిని అరెస్టు చేసినట్లు సామర్లకోట సిఐ కె దుర్గాప్రసాద్ చెప్పారు. నలుగురుని అరెస్టు చేసి వారి వద్ద నుంచి రూ.5,600 నగదు స్వాధీనం చేసుకున్నటుఉట తెలిపారు.

సారా బట్టీలపై దాడులు

ప్రజా-పెద్దాపురం

పెద్దాపురం ఎస్ఇబి స్టేషన్ పరిధిలో బుధవారం ఎస్ఇబి సిఐ కెవి.స్వామి ఆధ్వర్యంలో సారా బట్టీలపై దాడులు 200 లీటర్ల బెల్లపు ఊటను ధ్వంసం చేసినట్లు ఎస్ఐ వై.నాగేంద్ర కష్ణ తెలిపారు. ఆనూరులో గ్రామంలో మూడు లీటర్ల సారా స్వాధీనం చేసుకుని ఇద్దరు వ్యక్తులను అరెస్టు చేసి కోర్టులో హాజరు పరిచినట్టు తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి గాయాలు

ప్రజాశక్తి- రౌతులపూడి

బంగారయ్యపేట శివారులో బుధవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో అదే గ్రామానికి చెందిన ఇద్దరు వ్యక్తులకు తీవ్ర గాయాలయ్యాయి కరగాని లోవ తల్లి, కొలిమిన వరలక్ష్మి బహిర్భూమికి వెళుతుండగా కత్తిపూడి వైపు వెళుతున్న లారీ ఢీకొనడంతో గాయాలయ్యాయి.

ఇఒపిఆర్‌డిగా శ్రావణ కుమార్ బాధ్యతల స్వీకరణ

ప్రజాశక్తి-చాగల్లు

చాగల్లు మండల పంచాయతీ విస్తరణాధికారిగా బుధవారం ఆర్. శ్రావణ్ కుమార్ బుధవారం బాధ్యతలు స్వీకరించారు. కష్ణాజిల్లా కలిదిండి మండలం నుంచి ఆయన బదిలీపై చాగల్లు మండలానికి వచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అందరి సహకారంతో మండలాభివృద్ధికి కృషి చేస్తానని అన్నారు.

హైస్కూల్‌కు మైక్‌సెట్ బహూకరణ

ప్రజాశక్తి-కడియం

దుళ్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు 2000 సంవత్సరం టెన్త్ బ్యాచ్‌కు చెందిన పూర్వ విద్యార్థులు మైకు సెట్‌ను బుధవారం బహూకరించారు. ఈ మైకు సెట్‌ను హైస్కూల్లో జరిగిన ఒక కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు రాజేంద్ర, యర్రా పోలేశ్వరరావు, స్కూల్ కమిటీ ఛైర్మన్ నూలు సోమేశ్వర్లు, ప్రధానోపాధ్యాయురాలు సంధ్యారాణికి అందజేశారు. ఉపాధ్యాయులు పూర్వ విద్యార్థులను అభినందించారు.

పంట కాలువల్లో పూడిక తీయాలి

ప్రజాశక్తి-ఏలేశ్వరం

పంట కాలవల్లో పూడికలు తీసి ఆదుకోవాలని రైతులు నగర పంచాయతీ, ఇరిగేషన్ కార్యాలయాలలో బుధవారం వినతిపత్రాలు సమర్పించారు. ఈ సందర్భంగా ఆకుల గంగరాజు మాట్లాడుతూ తిమ్మరాజు చెరువు నుండి సుమారు 600 ఎకరాల పంట పొలాలకు నీరు అందించే కాలువలు ఏలేశ్వరం మధ్య నుండి ప్రవహిస్తున్నాయన్నారు. ఇటీవల నగర పంచాయతీ ఆక్రమణల తొలగింపులో భాగంగా పంట కాలవలు పూడికతో నిండిపోయాయన్నారు. సదరు అధికారులు పూడికలు తీయకుంటే పంట పొలాలకు నీరు అందడం కష్టతరమవుతుందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. అధికారులు వెంటనే కూడికలు తొలగించాలని రైతులు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సామంతుల కిషోర్, పైల రామన్న, కరోతు సత్యనారాయణ, కొక శ్రీను, సామంతుల రామన్న, అప్పలస్వామి, నీలి భద్రరావు, కిలారి రామచంద్రరావు, సామంతుల చిన్నారావు ఉన్నారు.

నగదు అందజేస్తున్న సర్పంచ్ వీరమణి రాజా

విద్యా రంగానికి అధిక ప్రాధాన్యత

ప్రజాశక్తి-బిక్కవోలు

మన రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగానికి అధిక ప్రాధాన్యత ఇస్తోందని, విద్యార్థుల సర్వముఖాభివద్ధికి ప్రోత్సాహమిస్తోందని కొంకుదురు గ్రామ సర్పంచ్ సత్తి వీరమణి రాజా అన్నారు. స్థానిక కొంకుదురు ఉన్నత పాఠశాల్లో బుధవారం నిర్వహించిన జగనన్న ఆణిముత్యాలు కార్యక్రమంలో పాల్గొని విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. టెన్త్ పరీక్షల్లో పాఠశాల స్థాయిలో ప్రథమ, ద్వితీయ, తతీయ స్థానాలు సాధించిన పడాల శివసాయి నారాయణ, గొలుగూరి గీతాహాసిని, కోరుకొండ యువ సూర్య శ్రీరామ్‌ల తరపున వారి తల్లిదండ్రులకు వరుసగా రూ.3వేలు, రూ.2వేలు, రూ.1000 నగదు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు మల్లిపూడి శ్రీనివాస్, ఎంపిటిసి సభ్యుడు పివి, వైసిపి నాయకుడు రొంగల అప్పాజీ పాల్గొన్నారు.

సత్రం భూముల వేలంపై సన్నాహక సమావేశం

ప్రజాశక్తి- గోకవరం

ఎపి రైతు కూలీ సంఘం పోరాట ఫలితంగా రంప ఎర్రంపాలెంలో సుందరమ్మ సత్రం భూములను దేవదాయ ధర్మాదాయ శాఖ సర్వే నిర్వహించి స్వాధీనం చేసుకుని బహిరంగ వేలం నిర్వహించబోతోందని ఎపిఆర్ సిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కర్నాకుల వీరాంజనేయులు అన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో రైతు కూలీ సంఘం నాయకులు తో బుధవారం వేలం పాటలో పాల్గొనడానికి సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ ప్రకటనపై రైతు కూలీ సంఘం నాయకులు హర్షం వ్యక్తం చేస్తున్నామన్నారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీస్ బందోబస్తుతో కట్టు దిట్టమైన చర్యలు తీసుకుని వేలంపాటలు నిర్వహించాలని ప్రభుత్వాన్ని కోరారు.

సమావేశంలో మాట్లాడుతున్న హనుమంతరావు

ఎంపిపిపై దాడి చేసిన వారిని తక్షణం అరెస్టు చేయాలి

ప్రజాశక్తి- రౌతులపూడి

ఈ నెల 13న వైసిపి ఎంపిపి రాజ్యలక్ష్మిపై దాడి చేసి కులం పేరుతో దూషించిన వారిని తక్షణమే అరెస్టు చేయాలని ఎంపిపి సంఘం రాష్ట్ర అధ్యక్షులు మేకల హనుమంతరావు డిమాండ్ చేశారు. బుధవారం ఎంపిపి రాజ్యలక్ష్మికి సంఘీభావం తెలిపారు. అనంతరం విలేకరులతో సమావేశమయ్యారు రాష్ట్రంలో మహిళా సాధికారతకు ముఖ్యమంత్రి వైఎస్.జగన్ జగన్మోహన్ రెడ్డి ఎంతో ప్రాధాన్యత ఇస్తున్నారని తెలిపారు మండల ప్రథమ మహిళ అయిన ఎంపిపిపై దాడికి దిగడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్లు పేర్కొన్నారు. న్యాయం జరగకపోతే ఉద్యమం చేపడతామని హెచ్చరించారు. మండల స్థాయిలో కనీస ప్రోటోకాల్ ఇవ్వకపోవడంపై ఆయన ఉన్నతాధికారుల దష్టికి తీసుకెళ్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా అధ్యక్షురాలు జ్యోత్స్న, గొల్లపల్లి బుజ్జి, సత్తిబాబు వైసిపి నాయకులు వాసిరెడ్డి జమీలు, పలు గ్రామాల సర్పంచులు తదితరులు ఉన్నారు.

దుర్వ్యసనాలకు దూరంగా ఉండాలి

ప్రజాశక్తి-ఏలేశ్వరం

విద్యార్థులు దుర్వ్యసనాలకు దూరంగా ఉండాలని ప్రత్తిపాడు సిఐ కె కిషోర్ బాబు సూచించారు. అంతర్జాతీయ మాదకద్రవ్య నివారణా దినోత్సవాన్ని పురస్కరించుకొని స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రిన్సిపల్ బోను రామకష్ణ అధ్యక్షతన బుధవారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఇంటర్మీడియట్ దశలోనే విద్యార్థులు దేనికైనా త్వరగా ఆకర్షితులవుతారన్నారు. దుర్వ్యసనాల వల్ల విద్యార్థుల జీవితాలు పాడవడంతో పాటు వాళ్ల కుటుంబాల పరువు రోడ్డున పడుతుందన్నారు. అధ్యాపకులు, విద్యార్థుల తల్లిదండ్రులు ఎప్పటికప్పుడు విద్యార్థులను గమనిస్తూ ఉండాలని ఆయన సూచించారు. విద్యార్థులు బయట వ్యక్తుల మాటలు వినేటప్పుడు ఒకటికి పదిసార్లు ఆలోచించుకోవాలన్నారు. ఎస్ఐ జి.సతీష్ మాట్లాడుతూ ఈవ్ టీజింగ్, అసాంఘిక కార్యక్రమాలు, ఆకతాయిల కదలికలపై ప్రతిరోజు పెట్రోలింగ్ నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు కేశవరావు, రఘురాం, ఉష మాధురి, జ్యోతి, రాజేంద్రప్రసాద్ ప్రతాప్ సచివాలయ, పోలీస్ సిబ్బంది ఉన్నారు.

ఏలేశ్వరం ఎంపిడిఒగా సాగర్

ప్రజాశక్తి-ఏలేశ్వరం

ఏలేశ్వరం నూతన ఎంపిడిఒగా ఎం.ప్రేమ్ సాగర్ పదవీ బాధ్యతలు చేపట్టారు. అనకాపల్లి జిల్లా కోటవురట్ల నుంచి పదోన్నతిపై ఏలేశ్వరం ఎంపిడిఒగా బాధ్యతలు చేపట్టిన ప్రేమ్ సాగరను మండలంలోని గ్రామ కార్యదర్శులు సిబ్బంది స్వాగతం పలికారు. స్వాగతం పలికిన వారిలో ఇఒపిఆర్‌డి కెవి.సూర్యనారాయణ, కార్యదర్శులు ఎన్‌విఆర్‌ఆర్.వర్మ, విఎల్‌ఎన్.రాజన్ రాజ్, మంజు భార్గవి మోహన్ కుమార్ బాబు, ఐ.అశ్విని, సిబ్బంది కిరణ్ సురేష్ తదితరులు ఉన్నారు.

బహుమతులు అందజేస్తున్న సిబ్బంది

విద్యార్థులకు క్విజ్ పోటీలు

ప్రజాశక్తి-ఐ.పోలవరం

అఖిల భారత స్కూల్ క్విజ్-2023లో భాగంగా ఐ.పోలవరంలోని బ్యాంక్ ఆఫ్ బరోడా బ్రాంచ్ వారి ఆధ్వర్యంలో బుధవారం క్విజ్‌పోటీలు నిర్వహించారు. మండలం లోని 11హైస్కూల్స్‌లోని విద్యార్థులకు ఐ. పోలవరం జెడ్‌పి ఉన్నత పాఠశాల బరోడా బ్రాంచ్ మేనేజర్ జోగి రవి కిరణ్, ఇన్విజిలేటర్ కటకం నాగ గణేశ్వరరావు వారి ఆధ్వర్యంలో ఈ పోటీలు నిర్వహించారు. జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాల(వడ్డీచెరువు) విద్యార్థులకు ప్రథమ బహుమతి (రూ.5వేలు), జెడ్‌పి ఉన్నతపాఠశాల (ఐ.పోలవరం)విద్యార్థులు ద్వితీయ బహుమతి (రూ.4వేలు), జెడ్‌పి ఉన్నత పాఠశాల(జి.మూలపాలెం) విద్యార్థులకు తతీయ బహుమతి (రూ.3 వేలు) సాధించారు. బహుమతులు సాధించిన విద్యార్థులను ఎంఇఒ కాండ్రేగుల వెంకటేశ్వరరావు, పాఠశాల గెజిటెడ్ హెచ్‌ఎం వీధి సురేష్ బాబు, ఉపాధ్యాయులు అభినందించారు.

విద్యార్థులకు యూనిఫారం, పాఠ్యపుస్తకాలు విడుదల

ప్రజాశక్తి-కపిలేశ్వరపురం

మండలంలోని 37 ప్రాథమిక ,6 ప్రాథమికోన్నత, 8 ఉన్నత, పాఠశాలల్లోని విద్యార్థులకు యూనిఫాం, పాఠ్యపుస్తకాలు, విడుదల అయినట్లు బుధవారం ఎఇఒ కె.తాతారావు తెలిపారు. 34,123 పాఠ్యపుస్తకాలు రావాల్సి ఉండగా 24,088 పాఠ్యపుస్తకాలు విడుదలయ్యాయన్నారు. అలాగే 22,730 నోట్ బుక్స్ కుగాను నూరు శాతం , 3,776 షూస్, సాక్స్‌కు గాను 3,628 , యూనిఫాం 3,777గాను నూరు శాతం, 2,630 బెల్ట్ లకు గాను నూరు శాతం 647 డిక్షనరీ లకు గాను నూరు శాతం విడుదల కాగా 3,777బ్యాగులు విడుదల కావలసి ఉందని ఆయన తెలిపారు.

పంపింగ్ స్కీమ్ రక్షణ గోడ నిర్మించాలి

ప్రజాశక్తి-కపిలేశ్వరపురం

కపిలేశ్వరపురం మండలంలోని తాతపూడి సమీపంలో గోదావరి ఏటి గట్టు పై ఉన్న పంపింగ్ స్కీం భవనానికి రక్షణ గోడ నిర్మించాలని ప్రజలు కోరుతున్నారు .గతంలో ఈ గోడ తుఫాను ఉధృతికి నేలమట్టం అయింది. నీటి ఎద్దడి సమయాల్లోనే ఈ పంపింగ్ స్కీంను గోదావరి నది నుంచి సాగునీరు కు వినియోగిస్తారు. అధికారులు మిగిలిన రోజుల్లో ఈ భవనం వైపు కన్నెత్తి కూడా చూడటం లేదు. రక్షణ గోడ లేని ప్రాంతంలో కర్రలతో ఏర్పాటు చేశారు. గతంలో ఈ పంపింగ్ స్కీంలో ఉన్న సామగ్రి చోరీ అయ్యాయి. భవనంలో విలువైన మోటార్లు, సామగ్రి, ఉన్న నేపథ్యంలో ఆ ప్రాంతంలో రక్షణ గోడ నిర్మించాలని ప్రజలు, స్థానికులు, కోరుతున్నారు.

యానాం వార్తలు

హోమ్ కార్యదర్శిని కలిసిన ఎంఎల్ఎ గొల్లపల్లి

ప్రజాశక్తి - యానాం

యానాం నియోజకవర్గానికి సంబంధించి పలు సమస్యలపై ఎంఎల్ఎ గొల్లపల్లి శ్రీనివాస్ అశోక్ ఢిల్లీ హోమ్ సెక్రెటరీ అజయ్ కుమార్ భల్లాను బుధవారం కలిసి వినతిపత్రం అందించారు. మద్యం దుకాణాల్లో ఎంఆర్‌పి కంటే ఎక్కువ ధరలకు మద్యం అమ్ముతున్నారని, అక్రమంగా పక్క రాష్ట్రానికి మద్యం తరలిస్తున్నారని అలాంటి వారిపై చర్యలు తీసుకోవాలని ఫిర్యాదులో పేర్కొన్నారు. ప్రైవేట్ హాస్పిటల్స్‌లో ఆయుష్మాన్ భారత్ పథకాన్ని పూర్తిస్థాయిలో అమలు చేయాలని, తిరస్కరిస్తే అలాంటి ఆసుపత్రులను బ్లాక్ లిస్టులో పెట్టాలని కోరారు. ఐలాండ్ నెంబర్ 5లో రూ.కోట్లలో అవినీతి జరిగిందని దానిపై సిబిఐ విచారణకు చర్యలు చేపట్టాలన్నారు. ప్రభుత్వ శాఖల్లో ముఖ్యంగా విద్యా, వైద్య శాఖలో తప్పుడు ధ్రువపత్రాలతో ఉద్యోగం చేస్తున్న వారి జాబితాను హోమ్ సెక్రటరీకి అందజేశారు. భారీ వరదలకు రక్షణ గట్టు పూర్తిగా ధ్వంసమై సంవత్సరమైనా ఇప్పటివరకు ప్రభుత్వం చర్యలు చేపట్టలేదన్నారు.

ఘనంగా యోగా దినోత్సవం

అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని స్థానిక వైయస్సార్ ఇండోర్ స్టేడియంలో యోగా దినోత్సవం బుధవారం ఘనంగా నిర్వహించారు. ప్రాంతీయ పరిపాలనాధికారి ఆర్ మునిస్వామి అధ్యక్షతన ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యాశాఖ అధికారి పంపన లక్ష్మణ ప్రవీణ్, మున్సిపల్ మేనేజర్ ఖండవల్లి రామకష్ణ, ఎస్‌పి రఘునాయుగం, ఇతర శాఖల అధికారులు, విద్యార్థులు పాల్గొన్నారు. యానాం నెహ్రూ యువ కేంద్ర ఆధ్వర్యాన అంతర్జాతీయ యోగా దినోత్సవం సుభాష్ చంద్రబోస్ ఐటిఐ కళాశాలలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో యువజన అధికారి త్రిరి గోపి, ఎన్ఎస్ఎస్ రీజినల్ కో-ఆర్డినటర్ చింతపల్లి కష్ణ, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

డంపింగ్ రీసైక్లింగ్ పార్క్‌కు వ్యతిరేకం

స్థానిక మెట్టకూరు వార్డులోని గోపాల్ నగర్ విద్యుత్ సబ్ స్టేషన్ వద్ద డంపింగ్ యార్డ్‌కు సంబంధించి రీసైక్లింగ్ పార్క్‌ను పుదుచ్చేరి ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్నట్లు తమకు సమాచారం అందిందని అందుకు తాము పూర్తి వ్యతిరేకమని స్థానికులు ఆవేదన వ్యక్తం చేశారు. స్థానిక శారదా దేవి ఆలయం వద్ద గోపాల్ నగర్ చుట్టు ప్రక్కల గ్రామాల ప్రముఖులతో సమావేశం ఏర్పాటు చేశారు. వారు మాట్లాడుతూ స్థానికంగా రీసైక్లింగ్ పార్క్ నిర్మాణం చేపడితే అనేక ఇబ్బందులు ఎదుర్కొంటామని తమ గ్రామానికి ఆనుకుని స్కూల్స్ ఉన్నాయన్నారు. ఇప్పటికే ఆర్ఎఒ మునిస్వామి, స్థానిక ఎంఎల్ఎ గొల్లపల్లి శ్రీనివాస్ అశోక్, మున్సిపల్ కమిషనర్‌లకు వినతిపత్రాలు అందించినట్టు తెలిపారు. జనావాసాలు లేని చోటుకి తరలించాలని కోరారు. చట్ట విరుద్ధంగా నిర్మించడం సరికాదన్నారు. ప్రభుత్వం తన నిర్ణయాన్ని మార్చుకోవాలన్నారు. కాదని రీసైక్లింగ్ పార్క్ పెడితే కచ్చితంగా అడ్డుకుంటామన్నారు.

జూలై 23న యుడిసి రాతపరీక్ష

పుదుచ్చేరి వ్యాప్తంగా అప్పర్ డివిజన్ క్లర్క్ (యుడిసి) పోస్టుకు సంబంధించి అభ్యర్థులకు 2023 జూలై 23వ తేదీన ఆదివారం రాత పరీక్ష నిర్వహిస్తున్నట్లు ప్రభుత్వ అండర్ సెక్రెటరీ వి.జయశంకర్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. పరీక్షా వేదికలు, హాల్ టికెట్లు డౌన్లోడ్, ఇతర వివరాలు త్వరలో వెల్లడిస్తామన్నారు.

పైప్ లైన్ పగిలిపోవడంతో తాగునీటి ఎద్దడి

తీరప్రాంత గ్రామం గిరియాంపేట అడ్డగట్టు నుంచి బైరవ-పాలెం వెళ్లే రహదారిలో తాగునీటి పైపులైను కోసం సిమెంట్ రోడ్డును తవ్వి పూడ్చకుండా వదిలేశారు. దీంతో ప్రమాదాలు జరుగుతున్నాయని స్థానిక యువత అధ్యక్షుడు మల్లాడి రాజు ఆవేదన వ్యక్తం చేశారు. పైగా కొత్త పైపులైను వేసేటప్పుడు పక్కనే ఉన్న మరో పైపులైను పగిలిపోవడంతో సావిత్రినగర్ గ్రామంలో తీవ్ర తాగునీటి ఎద్దడి ఏర్పడిందన్నారు. అధికారులు స్పందించి సమస్య పరిష్కరించాలని కోరారు.

నరసింహారావుతో మాట్లాడుతున్న పెందుర్తి

మాజీ సొసైటీ అధ్యక్షునికి పెందుర్తి పరామర్శ

ప్రజాశక్తి-సీతానగరం

కూనవరం గ్రామానికి చెందిన సొసైటీ మాజీ అధ్యక్షులు నేదునూరి నరసింహారావుని బుధవారం మాజీ ఎంఎల్ఎ పెందుర్తి వెంకటేష్ పరామర్శించారు. ఇటీవల నరసింహారావుకు ప్రమాదవశాత్తు కాలువిరిగింది. నరసింహారావు యోగక్షేమాలను తెలుసుకుని వారితో కొద్దిసేపు మాట్లాడారు. అనంతరం కూనవరం గ్రామంలో పార్టీ నాయకులతో మాట్లాడారు. ఈ కార్యక్రమంలో కొల్లం రత్నం, రాయుడు శ్రీను తదితరులు పాల్గొన్నారు.



పాఠశాలలో రిజిస్టర్లు పరిశీలిస్తున్న రాంబాబు

పాఠ్య ప్రణాళిక పూర్తి చేయాలి

ప్రజాశక్తి-మండపేట

నెలవారి పాఠ్య ప్రణాళిక పూర్తి చేయాలని సమగ్ర శిక్ష ఎఎంఒ పి.రాంబాబు అన్నారు.బుధవారం మండలంలోని మారేడుబాక మండల ప్రజా పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలను ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బడి బయట ఉన్న విద్యార్థులను పాఠశాలలో చేర్పించాలన్నారు. అనంతరం బాల కార్మిక నిర్మూల వ్యవస్థలో భాగంగా కార్మిక శాఖ అధికారులతో కలిసి దుకాణ యజమానులకు అవగాహన కల్పించారు. చిన్నారులను పనిలో పెట్టుకోవద్దని వారికి చదువు చెప్పించాలని కోరారు.

సురక్ష కార్యక్రమంపై అవగాహన

ప్రజాశక్తి-ఆత్రేయపురం

జగనన్న సురక్ష కార్యక్రమం పై మండలంలోని బొబ్బర్లంక సచివాలయం వద్ద అవగాహన సదస్సు బుధవారం నిర్వహించారు. సదస్సు లో ఎంపిడిఒ నాతి బుజ్జి, మాట్లాడుతూ జగనన్న సురక్ష కార్యక్రమం ద్వారా గ్రామీణ ప్రాంతాల ప్రజలకు ఎటువంటి రుసుము చెల్లించకుండా ధ్రువపత్రాలను పొందవచ్చునని అన్నారు. రాష్ట్రంలో జూలై 1 నుంచి అన్ని గ్రామ, వార్డు సచివాలయాల వద్ద ప్రత్యేక క్యాంపులు జరుగుతా యన్నారు. గ్రామ సచివాలయములలో జారీ చేసే కుల, నివాస, ఆదాయ, జనన, మరణ, మ్యుటేషన్ ఫర్ ట్రాన్సాక్షన్, మ్యారేజ్ సర్టిఫికేట్, ఫ్యామిలీ మెంబర్, సర్టిఫికెట్లు, ఆధార కార్డులో మొబైల్ నెంబర్ అప్ డేట్, కొత్త రేషన్ కార్డు, రేషన్ కార్డు నమోదు, కౌలు గుర్తింపు కార్డులు తదితర 11 రకాల సర్వీసులను గ్రామస్తులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఎపి అవుట్ రీచ్ డైరెక్టర్ కప్పల శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

పోలింగ్ కేంద్రాన్ని పరిశీలిస్తున తహశీల్దారు

పోలింగ్ కేంద్రాల పరిశీలన

ప్రజాశక్తి-కపిలేశ్వరపురం

మండలంలోని మాచర, అంగర ,వాక తిప్ప, గ్రామాల్లో పోలింగ్ కేంద్రాలను తహశీల్దార్ కె.సూర్యారావు, ఎలక్షన్ డిటి ఎం మెహర్ బాబా లు బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా పోలింగ్ కేంద్రాల్లోని వసతి సౌకర్యాలు, విద్యుత్ సౌకర్యం, అక్కడ పరిస్థితులు, తదితర అంశాలను పరిశీలించి సమస్యలపై బిఎల్ఒలను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో ఆయా గ్రామాల విఆర్ఒలు తదితరులు పాల్గొన్నారు.

నవోదయలో దరఖాస్తుల స్వీకరణ

ప్రజాశక్తి - పెద్దాపురం

పెద్దాపురం జవహర్ నవోదయ విద్యాలయలో 2024-25 విద్యా సంవత్సరంలో 6వ తరగతి ప్రవేశానికి అర్హులైన అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలని నవోదయ విద్యాలయ ప్రిన్సిపల్ డాక్టర్ కె.రామిరెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లాలోని ప్రభుత్వ లేదా ప్రభుత్వ గుర్తింపు పొందిన పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులు దరఖాస్తు చేసుకోవడానికి అర్హులన్నారు. నవోదయ వెబ్‌సైట్‌లో లాగిన్ అయ్యి రిజిస్టర్ చేసిన దరఖాస్తులను నింపి 10-8 -2023వ తేదీలోగా పంపించాలన్నారు. ఈ అవకాశాన్ని అర్హులైన అభ్యర్థులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

'మానవత' కార్యవర్గం ప్రమాణ స్వీకారం

ప్రజాశక్తి-ఉండ్రాజవరం

మానవత స్వచ్ఛంద సేవా సంస్థ వ్యవస్థాపకులు ఎస్.రామచంద్రారెడ్డి ఆశయాలు నెరవేరేలా మానవత సభ్యులు కృషి చేయాలని మానవత జిల్లా కన్వీనర్ బోయపాటి రామలక్ష్మి తెలిపారు. బుధవారం పాలంగి మానవత ఉండ్రాజవరం కార్యాలయ భవనం వద్ద నిర్వహించిన మానవత నూతన కార్యవర్గం ప్రమాణ స్వీకారం కార్యక్రమంలో ఆమె పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ఆపదలో ఉన్న వారిని మానవత వెంటనే ఆదుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో 2023-24 సంవత్సరానికి గాను ఉండ్రాజవరం మండల శాఖ అధ్యక్షునిగా కడలి మాణిక్యాలరావు, ఉపాధ్యక్షులుగా కఠారి సిద్ధార్థ రాజు, సుంకవల్లి వెంకటేశ్వరరావు, కార్యదర్శి వివిఎస్ఎన్.ప్రసాద్, కోశాధికారి, జాయింట్ సెక్రటరీగా



ప్రమాణ స్వీకారం చేస్తున్న నూతన కార్యవర్గం

కంటిపూడి లక్ష్మీపతిలు, ఇసి సభ్యులుగా కోడూరి శ్రీనివాసరావు, అయిశెట్టి విజయరావు, మన్నే శ్రీనివాసరావు, ఉన్నమట్ల శ్రీను లు ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమంలో వెలిచేటి బోసు, పూర్వపు కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

సాదా సీదాగా మండల సమావేశం

ప్రజాశక్తి-పెదపూడి

పెదపూడి మండల పరిషత్ సర్వసభ్య సమావేశం ఎంపిపి కేతా తులసి అధ్యక్షతన బుధవారం సాదా సీదాగా జరిగింది. ఈ సందర్భంగా తులసి మాట్లాడుతూ అధికారులు సమస్యల పరిష్కారానికి చిత్తశుద్ధితో పనిచేయాలన్నారు. బాధ్యతారాహిత్యంగా వ్యవహరించే వారిపై నిబంధనల ప్రకారం తగిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. జెడ్‌పిటిసి సభ్యురాలు వేపకాయల వెంకటలక్ష్మి మాట్లాడుతూ గ్రామాల్లో చేపట్టే అభివద్ధి పనులపై ప్రజాప్రతినిధులకు తెలియజేయాలన్నారు. ఈ సర్వసభ్య సమావేశానికి ఆయా శాఖ సంబంధిత ఉన్నత అధికారులు హాజరై సభ్యులు అడిగిన ప్రశ్నలకు సరైన సమాధానాలు

మండల సమావేశంలో మాట్లాడుతున్న ఎంపిపి తులసి

అందించాలని అధికారులను కోరారు. పూర్తి స్థాయిలో ఆయా శాఖ అధికారులు హాజరుకాలేదు. తొలుత పద్మారెడ్డి వ్యవసాయ, విద్యాశాఖ, ఇరిగేషన్ తదితర శాఖలపై ఆయా అధికారులు వివరించారు. తహశీల్దారు టి.సుభాష్ మాట్లాడుతూ రామేశ్వరం, ఎపిత్రయం గ్రామాల్లో రీసర్వే ప్రక్రియ జరుగుగోందన్నారు. ఇప్పటివరకు 11 గ్రామాల్లో పూర్తయిందన్నారు. ఎంపిడిఒ విజయభాస్కర్ మాట్లాడుతూ సచివాలయం కార్యదర్శులు సంక్షేమ, అభివద్ధి పథకాలు అమలు సంబంధించి ఆయా గ్రామాల్లో ప్రజాప్రతినిధులకు తప్పనిసరిగా తెలియజేయాలన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపిపిలు కరెడ్ల వెంకన్నబాబు, ద్వారంపూడి పాల్గొన్నారు.

ఇంటి దస్తావేజు పోయినది

మరుకుర్తి సత్యనారాయణ, తండ్రి: లచ్చన్న, డోర్ నెంబర్ 6-85, పాత బట్టలు మార్కెట్, ద్వారపూడి, మండపేట మండలం, అంబేద్కర్ కోనసీమ జిల్లా, ఆంధ్రప్రదేశ్. నాకు అంబేద్కర్ కోనసీమ జిల్లా, మండపేట మండలంలోని ద్వారపూడి **ఇంటి దస్తావేజు నెంబర్ 1713/2003** కు సంబంధించిన ఒరిజినల్ పట్టాను ద్వారపూడి గ్రామం నుండి జెడ్.మేడపాడు లామినేషన్ చేయించుటకు వెళుతుండగా మార్గమధ్యలో పడిపోయినవి. దొరికినవారు ఈక్రింది అడ్రసుకు అందజేయగలరు.

మరుకుర్తి సత్యనారాయణ
తండ్రి: లచ్చన్న, డోర్ నెంబర్: 6-85
పాత బట్టల మార్కెట్, ద్వారపూడి
మండపేట మండలం, అంబేద్కర్ కోనసీమ జిల్లా
ఆంధ్రప్రదేశ్, ఫోన్: 6305068079

ఇంటి దస్తావేజు పోయినది

మరుకుర్తి శ్రీనివాసరావు, తండ్రి: సత్యనారాయణ, డోర్ నెంబర్ 6-85, పాత బట్టలు మార్కెట్, ద్వారపూడి, మండపేట మండలం, అంబేద్కర్ కోనసీమ జిల్లా, ఆంధ్రప్రదేశ్. నాకు అంబేద్కర్ కోనసీమ జిల్లా, మండపేట మండలంలోని ద్వారపూడి **ఇంటి దస్తావేజు నెంబర్ 1714/2003** కు సంబంధించిన ఒరిజినల్ పట్టాను ద్వారపూడి గ్రామం నుండి జెడ్.మేడపాడు లామినేషన్ చేయించుటకు వెళుతుండగా మార్గమధ్యలో పడిపోయినవి. దొరికినవారు ఈక్రింది అడ్రసుకు అందజేయగలరు.

మరుకుర్తి శ్రీనివాసరావు
తండ్రి: సత్యనారాయణ, డోర్ నెంబర్: 6-85
పాత బట్టల మార్కెట్, ద్వారపూడి
మండపేట మండలం, అంబేద్కర్ కోనసీమ జిల్లా
ఆంధ్రప్రదేశ్, ఫోన్: 6305068079

పాస్‌పోర్టు పోయినది

తూర్పుగోదావరి జిల్లా, దేవరపల్లి మండలం, సంగాయగూడెం గ్రామ కాపురస్తులైన శ్రీమతి గొర్రె రాణి, W/o. కేశవ అను నాకు పాస్‌పోర్టు నెంబరు **W2915786** కలదు. నేను మా ఇంటి దగ్గర నుండి ఆటోలో జిరాక్స్ నిమిత్తం యర్నగూడెం వెళ్ళుచుండగా మార్గం మధ్యలో పడిపోయినది. దొరికినవారు ఈ అడ్రసుకు, ఫోన్ నెంబరుకు తెలియజేయగలరు.

గొర్రె రాణి
W/o. గొర్రె కేశవ, సంగాయగూడెం
డోర్ నెం. 1-34, చర్చి దగ్గర, దేవరపల్లి మండలం
తూర్పుగోదావరి జిల్లా, పిన్: 534313
సెల్: 8919007696

దస్తావేజులు పోయినవి

మా క్లయింట్ అయిన తూర్పుగోదావరి జిల్లా, పెద్దాపురం మండలం, పెద్దాపురం, సుధా కాలనీ, డోరు నెం. 19-1-462/1రు కాపురస్తులు **బిక్కిన వెంకట సత్యకుమార్ గారి భార్య బిక్కిన వరలక్ష్మి గారు** నాకు ఇచ్చిన సంజాయిషీపై యావన్మందికి తెలియజేయునది ఏమనగా,

మా క్లయింట్ యొక్క ఆస్తి తాలూకు ఒరిజినల్ దస్తావేజులు తీసుకుని జిరాక్సు నిమిత్తం తన నివాసం నుండి ఆటోలో బయలుదేరి పెద్దాపురం జంక్షన్‌కు వెళ్ళుచుండగా దారిలో ది. 21-03-1986 సం॥రం తేదీ నాటి మా క్లయింట్ యొక్క ఆస్తి తాలూకు లింకు దస్తావేజు అనగా వద్లమాని నరశింహమూర్తి పేరున శ్రీ సామర్లకోట సబ్ రిజిస్ట్రారు వారి కార్యాలయములో రిజిస్ట్రీ కాబడిన **దస్తావేజు నెం. 556/1986** రు పోయినది. కావున సదరు పైన తెలిపిన దస్తావేజు ఎవరికైనా దొరికిన యెడల దయచేసి ఈ దిగువ అడ్రస్ నందు తెలియజేయవలసినదిగా కోరడమైనది.

బారు వెంకట రమణారావు
అడ్వకేటు, రాజమహేంద్రవరం
సెల్: 98490 69234

దస్తావేజులు పోయినవి

మా క్లయింట్ అయిన తూర్పుగోదావరి జిల్లా, పెద్దాపురం మండలం, పెద్దాపురం, సుధా కాలనీ, డోరు నెం. 19-1-462/1రు కాపురస్తులు **బిక్కిన అప్పారావు గారి కుమారుడు బిక్కిన వెంకట సత్యకుమార్ గారు** నాకు ఇచ్చిన సంజాయిషీపై యావన్మందికి తెలియజేయునది ఏమనగా,

మా క్లయింట్ యొక్క ఆస్తి తాలూకు ఒరిజినల్ దస్తావేజులు తీసుకుని జిరాక్సు నిమిత్తం తన నివాసం నుండి ఆటోలో బయలుదేరి పెద్దాపురం జంక్షన్‌కు వెళ్ళుచుండగా దారిలో ది. 29-10-2012 సం॥రం తేదీ నాటి మా క్లయింట్ అయిన బిక్కిన వెంకట సత్యకుమార్ పేరున శ్రీ సామర్లకోట సబ్ రిజిస్ట్రారు వారి కార్యాలయములో రిజిస్ట్రీ కాబడిన **దస్తావేజు నెం. 4938/2012** రు పోయినది. కావున సదరు పైన తెలిపిన దస్తావేజు ఎవరికైనా దొరికిన యెడల దయచేసి ఈ దిగువ అడ్రస్ నందు తెలియజేయవలసినదిగా కోరడమైనది.

బారు వెంకట రమణారావు
అడ్వకేటు, రాజమహేంద్రవరం
సెల్: 98490 69234